ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -285 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 26 ఆగస్టు 2025

## మండలానికో 'జన ఔషధి' స్టోర్...

# బీసీ యువతకు ఉపాధి

**వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష -అధికారులకు కీలక ఆదేశాలు**

**మండలానికో 'జన ఔషధి' స్టోర్...**

**బీసీ యువతకు ఉపాధి: సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా విస్తరణ**

**ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక**

**కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం**

**యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు, యూనివర్సిటీ ఏర్పాటు యోచన**


అమరావతి**ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగుమం అయ్యింది.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ది కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

మిగతాది 2లో...





## సంకటంగా సుంకాలు

**అమెరికా 50 శాతం సుంకాలు..**

**.నేడు పీఎంవోలో కీలక సమావేశం**

**భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా**

**బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం**

**ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం**

**రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు**

**చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం**

2లో.

## మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి

**ఇది ఆరంభం మాత్రమేం**

**: మంత్రి నారా లోకేశ్**

**తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి**

అమరావతి**ఆగస్టు 25 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ˇత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, 2లో...



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**విజయవాడలో ఇంటింటికీ వెళ్లి కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల**

**సెప్టెంబర్ 15 నాటికి పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యం**

అమరావతి**ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం విజయవాడ, పెనమలూరు ప్రాంతాల్లో స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు కార్డులను అందజేసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిగతాది 2లో...



## జిల్లాలో మీరే కమాండర్లు

**: వైసీపీ నేతలకు సజ్జల దిశానిర్దేశం**

**వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులతో సజ్జల సమావేశం**

**పార్టీ పునాదులను బలోపేతం చేయాలని సజ్జల పిలుపు**

**ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం**



అమరావతి**ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి**

వైసీపీ పునాదులను క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయడంపై ఆ పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులకు పిలుపునిచ్చారు. మిగతాది 2లో...

## ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు...

**ఒక్కొక్కరికీ రూ.1 లక్ష**



2లో.

## రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

**పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

**అధికారులతో సమీక్షించిన మంత్రులు**


**ఎప్పటికప్పుడు సరఫరాచేస్తున్నామన్న అచ్చన్న**

అమరావతి**ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి** : రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం (ఈ।షసశ ఏ÷ఎష) ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు.



## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

**చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం**



2లో.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.42 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 15వ తేదీలోగా రాష్ట్రంలోని ప్రతి లబ్ధిదారుని ఇంటికి స్మార్ట్ కార్డును చేర్చేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 5.90 లక్షల మందికి, కృష్ణా జిల్లాలో 5.17 లక్షల మందికి ఈ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కొత్త కార్డుల ద్వారా లబ్ధిదారులు రాష్ట్రంలోని ఏ చౌకధరల దుకాణంలోనైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కలుగుతుందని స్పష్టం చేశారు.

ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా



ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాల ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా కందిపప్పు, పామాయిల్, గోధుమలు వంటివి సరఫరా చేస్తున్నామని, ఇందుకోసం పీఓఎస్ మిషన్లను కూడా అప్‌గ్రేడ్ చేశామని అన్నారు.

గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం సబ్-రేషన్ డిపోల ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్డులో పేర్ల మార్పులు, చేర్పుల కోసం స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి

వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం %-% ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు.

ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# మండలానికో 'జన ఔషధి' స్టోర్...

ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన**

వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు

**45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం'

'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి**

పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# జిల్లాలో మీరే కమాండర్లు

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, పూడి శ్రీహరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం. మనోహర్ రెడ్డి వంటి పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పార్టీకి ప్రధాన కార్యదర్శులే కమాండర్ల వంటి వారని అభివర్ణించారు. పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని ఒక సవాలుగా స్వీకరించి, తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ఎప్పుడూ ప్రజాపక్షమే అనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు. మండల స్థాయి నుంచి బలమైన నాయకత్వం ఉంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని, వారి గొంతుకగా మారి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. మనమంతా ఒక బలమైన వ్యవస్థగా రూపుదిద్దుకోవాలని... ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.

# మోసం చేయడంలో ఇద్దరూ ఇద్దదే

● **తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్, **ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

## చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం

అమరావతి **ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి** వినాయక చవితి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు- చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు- చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు- ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. ఏపీలోని కోట్లాది మంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు- చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ. 25 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని కోట్లాది గణేశ్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేశ్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

-----------

# సంకటంగా సుంకాలు

## అమెరికా 50 శాతం సుంకాలు..

## .నేడు పీఎంవోలో కీలక సమావేశం

**ఆగస్టు 25 ఆంధ్ర ప్రగతి**

భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)నేడు అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది.

అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు.

మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు.. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలినేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో యూరియా కొరతపై ఆర్థిక మంత్రి పయ్యవుల కేశవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 5000 టన్నులు ఎక్కువగా మంజూరు చేసిందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ప్రతిపాదనలను ఎందుకు పంపించారని ఫైర్ అయ్యారు. సాగు విస్తీర్ణం తగ్గినా ఎందుకు యూరియా కొరత వస్తోందని నిలదీశారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూరియా పక్కదారి పట్టిందనే ఆరోపణల్లో వాస్తవం ఎంత అని ప్రశ్నించారు. సొసైటీ-ల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యవుల కేశవ్ ఆదేశించారు.

# ఐఐటీ, నిట్, నీట్ సాధించిన

## గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు...



ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. "వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుంది. అలాగే మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ-నీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ లలో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా, వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి మెమొంటోతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు వివరించారు.

తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 26 ఆగస్టు 2025

## ఆగస్టు 28 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు.

**రాపిడ్ అండ్ బ్లిట్జ్ ప్రత్యేక విభాగాలలో( ఏ వయస్సు వారైనా పాల్గొనవచ్చు).**

**సెప్టెంబర్ 13 , 14 వ తేదీలలో నంద్యాల జిల్లాలోనే జరగబోవు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
నంద్యాల పట్టణంలో సెప్టెంబర్ నెల 13వ, 14వ తేదీలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ %ుఁ% నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు నెల 28 వ తేదీ గురువారం ఉదయం 9 గంటల కు శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ స్వామి వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి రాపిడ్ అండ్ బ్లిట్జ్ వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఆగస్టు నెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవలసి ఉంటుంది.



చెస్ పోటీల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి.

ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబరు 9010451585.డాక్టర్.జి. రవికృష్ణ,అధ్యక్షులుజి. రామసుబ్బారెడ్డి,కార్యదర్శి ఎం.పి.రాజేష్,టోర్నమెంట్ డైరెక్టర్ .

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన

### ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజ్ విద్యార్థి సాయి చైత్ర

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
నంద్యాల పట్టణ శివారులోని వెంకటేశ్వర వరం దగ్గర ఉన్న ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల నందు అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కొండారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సీనియర్ నేషనల్ బేస్బాల్ పోటీలలో జాతీయస్థాయిలో ఎంపికైన విద్యార్థిని సిహెచ్ సాయి చైత్రను అభినందించారు. ఈ జాతీయ స్థాయి పోటీలు ఈనెల 29 నుండి రెండో తేదీ వరకు మహారాష్ట్రలోని అమరావతిలో జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎస్డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల చైర్మన్ ఎస్ కొండారెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ నేషనల్ బేస్బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మహిళల విభాగంలో జాతీయస్థాయిలో మా కళాశాల విద్యార్థిని సాయి చైత్ర ఎంపిక కావడం మా కళాశాలకు గర్వకారణం అన్నారు. అదేవిధంగా విద్యార్థిని సాయి చైత్ర మాట్లాడుతూ.. మా చైర్మన్ కొండారెడ్డి సహకారం, మేనేజ్మెంట్ ఇచ్చిన ప్రోత్సాహం వల్ల నేను బేస్బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మహిళల విభాగంలో జాతీయస్థాయిలో ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఇందుకు చైర్మన్ కు మరియు కళాశాల యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.




## ప్రజా అర్జీలను వేగవంతంగా జాగ్రత్తగా పరిష్కరించండి.

**ప్రజా అభిప్రాయ సేకరణను వేగవంతం చేయండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 25 :**
ప్రజా అర్జీలను వేగవంతంగా జాగ్రత్తగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా అభిప్రాయ సేకరణకు సంబంధించి బండి ఆత్మకూరు, నందికొట్కూరు, నంద్యాల, గోస్పాడు, బనగానపల్లె, చాగలమర్రి మండలాల్లో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడి సంతృప్తి పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు.1. కోయిలకుంట్ల మండలం, వల్లంపాడు గ్రామానికి చెందిన కత్తి వెంకట సుబ్బయ్య తనకు 44 శాతం వైకల్యం ఉందని తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2. రుద్రవరం మండలం, కోటకొండ గ్రామానికి చెందిన జె.రోజమ్మ వారికి 22/2బి సర్వే నెంలో రెండు ఎకరాల పొలం ఉందని, కానీ ఆన్లైన్ లో ఒక ఎకరా పొలం వేరే వ్యక్తి పేరు మీద నమోదు అయ్యిందని తమ పొలాన్ని తమకు ఇప్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు అర్జీ



సమర్పించారు. 3. బేరంచర్ల మండలానికి చెందిన ఆర్.నాగమ్మ తన భర్త చనిపోయి సంవత్సర కాలం అయ్యిందని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 334 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిధులతో ఆర్ టీ సి ప్రయాణికులకు ఉచిత మినరల్ వాటర్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 25:**
నంద్యాల జిల్లా కేంద్రం లోని ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులతో ఆర్ టీ సి కార్మికులు, ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యం కోసం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఆర్ టీ సి రీజనల్ మేనేజర్ రజియా సుల్తాన చెప్పారు.సోమవారం నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ ప్రాంగణంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులతో చేపట్టే మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ప్రయాణికులు, కార్మికులు, ఉద్యోగుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఎంపీ డాక్టర్ శబరి మంజూరు చేయడం అభినందనీయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ సురేష్, టీడీపీ నాయకులు అజయ్, మనోజ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం... పర్యావరణ పరిరక్షణకు చేయూతనిద్దాం.

**-ప్రజలకు పిలుపునిచ్చిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని... సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో... పిజిఆర్ఎస్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు మరియు అధికారులందరికీ క్లాత్ బ్యాగుతో సహా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగుతో సహా మొత్తం 2500 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.ముందుగా మట్టి వినాయక విగ్రహాలకు శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాసహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని.. పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలను వాడి నీటి కాలుష్యం, భూమి కాలుష్యం చేయకూడదు. రసాయనికంగా కృత్రిమ రంగులతో కూడిన గ్రహాలను వాడి నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం అవుతుంది. భూమి సారవంతం తగ్గుతుంది. త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయి. వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందాం. మన చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందాం. చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి



సంరక్షణ మనందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.ముఖ్యంగా పూజా సామగ్రిని కొన్నప్పుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో ఇస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఇష్టానుసారంగా వినియోగించి పడేయడం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతోంది. పర్యావరణ పరిరక్షణకు నేడు పంపిణీ చేస్తున్న విగ్రహాలను క్లాత్ బ్యాగులలో సరఫరా చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి.%ఖ%జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను జిల్లాలో బ్యాన్ చేయడం జరిగింది. ఒక నెల రోజులు సమయం గడువు ఇచ్చాం. దాదాపు గడువు ముగుస్తోంది. గడువు ముగిసిన పిదప కూడా ఇంకను ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అమ్మిన వారిపై... మొదటిసారి పదివేల రూపాయలు జరిమానా, రెండవసారి రూ.20 వేలు, మూడోసారి పట్టుపడితే షాపులు సీజ్ చేయమని ఉత్తర్వులు జారీ చేశాం. అంతేకాకుండా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధిస్తూ ఇచ్చిన నోటీసులను మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు ప్రతి షాపు వారికి తెలియజేసి షాపు ముందు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు.

**రైతులు పంటకు అవసరం మేరకు యూరియా వాడాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 25:**
జిల్లాలో రైతుల పంట పొలాల వినియోగార్థం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో యూరియా నిల్వలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో రైతుల అవసరం మేరకు 40,363 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యూరియా నిల్వల పర్యవేక్షణ కోసం జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, తహశీల్దార్లు ఆధ్వర్యంలో టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరు సిబ్బంది రైతు సేవా కేంద్రాలు, ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేసి ప్రతి రోజూ రిపోర్టు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రూ.2267/- విలువ చేసే యూరియాను రైతుల శ్రేయస్సు కోసం సబ్సిడీ రూపంలో రెండు వేల రూపాయలు తగ్గించి కేవలం రూ.267/- కు అందజేయడం జరుగుతోందన్నారు. యూరియా నిల్వలు జిల్లాకు వచ్చిన వెంటనే నమోదు చేయడంతో పాటు అమ్మకాలు జరిపిన వెంటనే రైతులలో ఈ-పాస్ యంత్రంలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అదే విధంగా ఐఎఫ్ఎంఎస్ సైట్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయడం ద్వారా జిల్లాకు అవసరం మేరకు నిల్వలు రావడం జరుగుతోందన్నారు.కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించి శాఖల వారీగా నెల వారీగా, త్రైమాసికంగా, సంవత్సర వారీగా పెండింగ్ ఉన్న నివేదికలను సంబంధిత శాఖల ఈరోజు సాయంత్రంలోగా అప్లోడ్ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్వచ్ఛత అవార్డులకు సంబంధించి జిల్లా పరిధిలో ఉత్తమంగా నిర్వహిస్తున్న కార్యాలయాలను ఎంపిక చేసి 55 స్వచ్ఛ అవార్డులను ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా రాష్ట్రంలో ఇచ్చే అవార్డులకు కూడా సిఫార్సు చేయడం జరుగుతోందన్నారు. స్వచ్ఛ అవార్డులకు సంబంధించి ఎంపికైన వారికి చెకింగ్ చేయడంతో పాటు అక్టోబరు 2వ తేదీన అవార్డులు ఇవ్వడం జరుగుతోందన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## మట్టి వినాయకుల అవగాహన సదస్సును విజయవంతంగా జరిపిన బాల అకాడమి సిల్వర్ ఓక్స్ పాఠశాల.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:** పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో సోమవారం నాడు మట్టి వినాయకుల అవగాహన సదస్సునుఏర్పాటు చేయడము జరిగినది. ఈ కార్యక్రమము బాల అకాడమి పాఠశాలలో ఈనాడు మరియు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సంస్థ నుండి విచ్చేసిన రామకృష్ణ అధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పాఠశాల డైరెక్టర్ రవీంద్ర నాథ్ కరస్పాండెంట్ శ్రీ మతి మాధవీలత, మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సంస్థ అధికారి అయిన రామకృష్ణ చిన్నారులందరికి మట్టి వినా యకులను తయారు చేసి పంపిణి చేయడం జరిగినది. మరియు ప్లాస్టిక్ ఆఫ్ ఫారిస్ వల్ల కలిగే నష్టాలు మరియు అవి వాతవరణానికి కలిగించే నష్టాలని తెలిపి, మన ప్రకృతి, పర్యా వరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత. మనదే అని, బాల అకాడమి పాఠశాల గత 10 ఎఎ సంఎఎ రాలుగా మట్టి వినా యకులను పంపిణి చేస్తున్నది. అని ఇందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎరువుల, పురుగుమందుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు.

**ఎవరైనా అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు.**

**సిఐ దస్తగిరి బాబు.ఎస్ఐ చిన్న పీరయ్య. వ్యవసాయ అధికారి సుధాకర్.**

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 25:**



నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నెల 24వ తేదీన ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని ఎరువులు, మరియు పురుగు మందులు విక్రయిం చే అన్ని దుకాణాలపై శిరివెళ్ళ సీఐ దస్తగిరిబాబు, ఎస్సై పీరయ్య యాదవ్ పోలీస్ సిబ్బంది వ్యవసాయ అధికారులతో కలిసి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో దుకాణాలలో ఉన్న యూరియా బస్తాల నిల్వ వివరాలు స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కొంతమంది వ్యాపారులు యూరియాను స్టాక్ నిల్వ ఉంచి, అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎవరైనా వ్యాపారులు యూరియాను దాచిపెట్టి, కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరు వులు సమయానికి, సరైన ధరకే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కఠినమైన పర్యవేక్ష ణ చేస్తోందని తెలియజేశారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు తరచూ కొనసాగుతాయని, శిరివెళ్ళ పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

## మార్క్ఫెడ్ యూరియా గోడౌన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

**ఎంఆర్పి ధర కట్టే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 25:** జిల్లాలో నిల్వ ఉన్న యూరియా లభ్యతపై మార్క్ఫెడ్ గోడౌన్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం స్థానిక అయ్యలూరిమెట్టలోని మార్క్ఫెడ్ రేఖా గోడౌన్ లో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా....మార్క్ఫెడ్ కు సంబంధించిన రేఖా గోడౌన్స్ లో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో అవసరమైన గ్రామాలకు యూరియా ఎటువంటి కొరత లేకుండా సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల దుకాణలలో మరియు ప్రాథమిక పరపతి సంఘాలు రైతు సేవా కేంద్రాలలో యూరియా అమ్మకాలను డిబిటిలో నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా కూడా ఎంఆర్పి ధరల కంటే అధిక ధరలకి విక్రాయించినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాకు త్వరలో దాదాపు 2300 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని కావున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు.

## రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి.

**ముస్తపల్లె రైతుసేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్.**

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు,ఆగస్టు, 25:**



మండలంలోని రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఆత్మకూరు మండలం, ముస్తపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రం, వసుంధర ఎరువుల దుకాణంలో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ సరిపడా యూరియా అందజేయడం జరుగుతుందన్నారు. యూరియా సరఫరాలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి యూరియా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పంటకు సరిపడా యూరియా మాత్రమే వాడాలని యూరియాను అధిక మోతాదులో వాడి పంట దిగుబడి కోల్పోరాదన్నారు. ప్రభుత్వం ఏ సీజన్ కు సంబంధించి ఆ సీజన్లో రైతులకు సరిపడా యూరియా అందజేయడం జరుగుతుందని రైతులు రబి సీజన్ కు సంబంధించి ముందుగానే యూరియా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా యూరియా సక్రమంగా సరఫరా చేయాలని ఆర్ఎస్కే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక కల్పన సెంటర్ వివేకానంద విగ్రహం దగ్గర భాష్యం స్కూల్ మరియు టాటా ఏఐఏ వారు నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అనంతరం ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయిన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ లాయర్ రామచంద్ర రావు, బనగానపల్లి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి , నంద్యాల ఎమ్మార్వో శ్రీనివాసులు , మధుర స్వీట్స్ చైర్మన్ లింగా రెడ్డి , ఆర్గనైజేషన్ సెక్రెటరీ దూదేకుల రాజా హుస్సేన్ , భాష్యం స్కూల్ జెడ్ఈవో అనిల్ కుమార్ , కర్నూలు డివిజన్ ఇంచార్జి శ్రావణ్ కుమార్ , ప్రిన్సిపాల్ హాలిమ , టాటా ఏఐఏ అసిస్టెంట్ మేనేజర్ బాలరాజు , శ్రీనివాసులు , శివ సుబ్బయ్య , మల్లికార్జున తదితరులు పాల్గొనారు.

## దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లలో వెరిఫికేషన్ పేరుతో వికలత్వ శాతాన్ని తగ్గించారని ధర్నా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వికలాంగుల పెన్షన్లకై చేపట్టిన రీవెరిఫికేషన్ ప్రక్రియలో అర్హులైన, నిజమైన వికలాంగుల, హెల్త్ పెన్షన్లు, మానసిక వికలాంగుల పెన్షన్లు తొలగించడం అన్యాయం కనుక, తొలగించిన పెన్షన్లు అన్నిటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, వికలాంగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ మరియు వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి డీఎంహెచ్వో వెంకటరమణ కి వినతిపత్రం అందడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి వికలాంగులకు పెన్షన్ పునరుద్ధరించాలని, ఇటీవల వెరిఫికేషన్ పేరుతో వైద్యులు వికలత్వ శాతంను భారీగా



తగ్గించారని, 2010లో సదరం క్యాంపులో ముగ్గురు డాక్టర్లతో పాటు ఫిజియోథెరపీ డాక్టర్ దాదాపుగా ఒక్కొక్క వికలాంగుడిని 10 నిమిషాలు పరీక్షలు నిర్వహించి ఇచ్చిన సర్టిఫికెట్లను కాదని ఇప్పుడు ఒక్క డాక్టర్ పరీక్షలు చేసి ఇష్టం వచ్చినట్లుగా వైకల్య శాతాన్ని తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మంజూరు చేసిన సదరం సర్టిఫికెట్ల పై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు. పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న వికలాంగులకు ఈ ప్రభుత్వం చాలా అన్యాయం చేసింది అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి శాపంగా ఉన్న 174 వ జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగుల సంజీవిని అయిన దివ్యాంగుల చట్టం 2016 ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్ అసెంబ్లీలో ఆమోదిస్తే దివ్యాంగుల జీవితాలలో వెలుగులు ఉంటాయని ఆయన కోరారు. ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యుల పైన కఠినమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు . ఈ కార్యక్రమంలో వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు మరియదాసు, డీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి శివశంకర్, దేవరాజు, డిహెచ్పిఎస్ అధ్యక్షులు సుధాకర్, సామాజిక సేవకుడు మురళి, దివ్యాంగుల సంఘం నాయకులు కిరణ్ కుమార్, నబి రసూల్, మనన్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల భారీ నుండి రైతుల పంట పొలాలను కాపాడండి.

**నల్లమల ఫారెస్ట్ వెంట రక్షణ వలయం నిర్మించాలి. -ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
నంద్యాల జిల్లాలోని అటవీ సమీప ప్రాంతాలైన కొత్తపల్లి, ఆత్మకూరు , మహానంది, రుద్రవరం, చాగలమర్రి మండలాలతో పాటు కొలిమిగుండ్ల మండలాల్లో గ్రామాల్లో రైతాంగం సాగు చేసుకున్న మొక్కజొన్న, మినుము, వరి, వేరుశనగ, ఇలాంటి పంటలను అడవి జంతువులైన అడవి పందులు తీవ్రంగా తొక్కి, తిని, మొక్క విత్తనం దశ నుండి పంట చేతికొచ్చే వరకు నష్టం కలిగించడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే సరైన దిగుబడి లేక అరకొర వచ్చిన దిగుబడికి గిట్టుబాటు ధర లేక తీవ్రమైన అప్పులతో ఇబ్బంది పడుతున్న రైతాంగానికి అడవి పందులు కలిగించే పంట నష్టం మరింత భారంగా మారింది. కావున జిల్లా కలెక్టర్



గారు వెంటనే స్పందించి జిల్లాలో పంట నష్టం జరగకుండా, రైతులను కాపాడేందుకు అటవీ సమీప గ్రామాల నుండి పంట పొలాల్లోకి అటవీ జంతువులు రాకుండా ఉండేందుకు అవసరమైన రక్షణ వలయాలు నిర్మించాలని, పంట నష్టం చేసే పందులను రైతులు కాల్చివేసేందుకు అనుమతి కల్పించాలని, పంట నష్టం జరిగినప్పుడు గతంలో నిర్ణయించినట్లు ఎకరానికి 5000 లేదా 10000 రూపాయల ప్రకారం కాకుండా నష్టం యొక్క తీవ్రతను బట్టి ఎకరాకు 30000 వరకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ .రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షుడు వి .సుబ్బారాయుడు కి వినతి పత్రం సమర్పించారు. గడిచిన వారం లోనే కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురం, రుద్రవరం మండలం కొలిమిగుండ్ల మండలంలో మొక్కజొన్న తీవ్రంగా తొక్కి, తినటం వల్ల తీవ్రంగానష్టం పోయినరైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని వారు కోరారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ అమలు చేయాలి.

**స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక నూనెపల్లె సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగినది. ధర్నా ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి యేసురత్నం ఏ నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం వెంటనే కల్పించాలని పండగ సెలవులు మంజూరు చేయాలని టెండర్ విధానం రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
దేశంలోనూ రాష్ట్రంలోనూ పాలకులు అయితే మారుతున్నారు తప్ప గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలు మార్పు చెందడం లేదు పంచాయతీ కార్మికులకు పంచాయతీ నిధులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని ప్రజా ఆరోగ్యము పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులు 30 నుండి 40 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల జీవో అమలు చేయడం లేదు ఎలాంటి బెనిఫిట్స్ లేకుండానే రిటైర్ అవుతున్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు పార్టీలు మారినప్పుడల్లా తమ బ్రతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు



నిరాశ ఎదురవుతున్నది. 551 జీవో ప్రకారం పిఎఫ్ అమలు చేయాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఈఎస్ అమలు చేయాలి. జీవోలు ఉన్న ఏ ఒక్కటి అధికారులు అమలు చేయడం లేదు టెండర్ విధానం రద్దు చేయాలని జీవో ఉన్న అమలు చేయడం లేదు పండగ సెలవులు జాతీయ సెలవులు లేవు పని పైన ఉన్న శ్రద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులకు లేదు. రోజురోజుకు ధరలు పెరుగుతున్న గత ఏడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచడం లేదు కరోనా టైంలో అధికారులు పోటీపడి గ్రామపంచాయతీ కార్మికులకు శాలువాలు కప్పి పూలదండలు వేశారు తప్ప వారి సంక్షేమాన్ని గురించి ఏనాడు పట్టించుకోలేదు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ డి పి ఓ గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. టెండర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రతి నెల ఐదో తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ముద్దు పేర్లతో ప్రచారాల కోసం వందల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమానికి ఎందుకు ఖర్చు పెట్టడం లేదని వారు అన్నారు. గ్రామపంచాయతీలను పరిశుభ్రం చేస్తామని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని పదే పదే ప్రకటిస్తున్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిపిఓ లలితా బాయ్ కి ఇవ్వడం జరిగింది. డిపిఓ మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతీలలో పీఎఫ్ అమలు కోసం చర్యలు తీసుకుంటామని గుర్తింపు కార్డులు ఇస్తామని పెండింగ్ జీతాలు వెంటనే ఇస్తామనిగ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిమ్మరాజు నాయకులు సాలయ్య నెట్టకల్లు రామాంజనేయులు మద్దయ్య సుబ్బరాయుడు దేవదాసు సుభద్రమ్మ వసంత రమాదేవి హనుమంతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు 300 మంది ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం దొంగ ఓట్లను ప్రోత్సహిస్తుంది.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**
నంద్యాల టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన యువ నాయకుడు అయినటువంటి రాహుల్ గాంధీ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఎలక్షన్ల నుంచి ఎలక్షన్ ఆఫీసర్లతో కుమ్మక్కై దొంగ ఓట్ల సవరణ చేస్తూ వారి యొక్క మంత్రి అయినటువంటి అమిత్ షా వీరి సమక్షంలో బీహార్ ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ ప్రతి రాష్ట్రంలో ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో పర్యటిస్తూ భారతదేశ ప్రజలకు నరేంద్ర మోడీ ఎలాగా ఓట్ల చోరీ చేస్తున్నాడు అనే దాని గురించి వివరించుకుంటూ 300 కిలోమీటర్లు యాత్ర చేస్తూ భారతదేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అవశ్యపాలు చేస్తూ ఈ యొక్క బిజెపి ప్రభుత్వం వారికి సహకరిస్తున్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలు ప్రజలు వారి ఓటును వారు ఉపయోగించుకోకుండా వారిని అడ్డుకుంటూ ఎలక్షన్లలో దౌర్జన్యాలు కొనసాగిస్తూ వారు ఎలా గెలిచారు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనే దాని గురించి రాహుల్ గాంధీ వారి యొక్క ప్రభుత్వంలో అధికారంలో ఉన్న కర్ణాటక హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా ఈ యొక్క దొంగ ఓట్లు వారి ఈ యొక్క ఓట్లు చోరీ ఎలా జరిగింది అనే దానిమీద రాహుల్ గాంధీ ప్రతి రాష్ట్రంలో ప్రజలకు వివరిస్తూ ప్రజలకు వివరిస్తూ తిరుగుతున్న సందర్భంగా నంద్యాలలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఈ యొక్క మోడీ ప్రభుత్వం ఈ వేముల ద్వారా గతంలో జగన్మోహన్ రెడ్డి 151 సీట్లు ఎమ్మెల్యే సీట్లు ఇప్పుడున్న కూటమి బిజెపి జనసేన తెలుగుదేశం ఈ యొక్క ప్రభుత్వాలు కూడా దొంగకోట్లనే గెలిచింది అనడానికి నిస్సందేహంగా ప్రజలు అర్థం చేసుకుంటున్నారని చెప్పి కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేసుకుంటూ నేటికైనా గాని భారత దేశ ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఎలా అభాష్యం చేస్తున్నారు. ఈ ప్రభుత్వాలు అనేదానికి నిదర్శనంగా నేడు అమలవుతున్న ఎలక్షన్ కమిషనర్ కూడా ఈ యొక్క కేంద్ర ప్రభుత్వానికి తొత్తులుగా తొత్తులుగా మారి ప్రతి రాష్ట్రంలో ఈ యొక్క దొంగ నోట్ల అరికట్టాలని చెప్పి కాంగ్రెస్ పార్టీగా మేము తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నంద్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతి అబ్రహం సలాం శ్రీనివాసులు ఇలియాస్ వై అహ్మద్ మొదలగు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సుగాలి ప్రీతి కేసు దోషులను కఠినంగా శిక్షించాలి.

**సాకే శైలజనాథ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 25:** సుగాలి ప్రీతి బాయ్ అనే ఒక గిరిజన విద్యార్థిని తాను చదువుతున్నటువంటి పాఠశాలలో అత్యాచారానికి గురై హత్యకు పాల్పడిన విషయం తెలిసిందే ఈ సంఘటన జరిగి దాదాపు 8 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు నిందితులను శిక్షించకపోవడం బాధ ఉంది. ముఖ్యంగా దళిత, గిరిజనులకు అన్యాయం జరిగితే చట్టాలను సరైన పద్ధతిలో వినియోగించుకొని రాష్ట్ర ప్రభుత్వా%శీ% నిందితులను శిక్షించడంలో విఫలమవుతుంది. తనకు జరిగిన అన్యాయం రాష్ట్రంలోని ఏ ఒక్క గిరిజన మహిళకు జరగకూడదని ఉద్దేశంతో సుగాలి ప్రీతి తల్లి ఉన్నతాధికారులను కలిసేందుకు తాను యాత్ర చేపట్టాతాను అనుమతి ఇవ్వండి అని రాష్ట్ర పోలీసు అధికారులకు, ప్రభుత్వ అధికారులకు విన్నవించిన వారు ఏమాత్రం పట్టించుకోకుండా కనీసం ఆమెకు తన ఆవేదన తెలుపుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకపోవడం బాధాకరమని సుగాలి ప్రీతి కుటుంబానికి అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పరంగా రావలసినటువంటి సౌకర్యాలు అన్నిటిని కల్పించడం జరిగింది ఎన్నికలకు ముందు ఎన్నికల్లో ప్రయోజనం కోసం సుగాలి ప్రీతి కేసును సిబిఐ కి అప్పగిస్తానని చెప్పిన ఇప్పటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు వచ్చిన తర్వాత కనీస కనీసం ఆ కుటుంబం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడమే కాకుండా కనీసం తాను ఇచ్చిన హామీని పూర్తిగా మర్చిపోవడం చూస్తే అర్థమవుతుంది వారికి ప్రజల పట్ల ఎంత మాత్రం ప్రేమ ఉందో కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ స్పందించి సుగాలి ప్రీతి కేసు లోని నిందితులను శిక్షపడేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించండి. - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 25:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.




1). నాకు గడివేముల మండలం గని పొలిమేరలో సర్వే నంబర్ 1106/9 నందు 3.54 ఎకరాల పొలం ఉంది. నేను పొలం సాగు చేసుకునేందుకు పోనివ్వకుండా ఎల్కే తండాకు చెందిన బి. మధు నాయక్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని నాకు న్యాయం చేయండని ఎల్కే తండాకు చెందిన జనార్ధన్ నాయక్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2) కె.రమేష్ రెడ్డి అనే వ్యక్తి నేను హైదరాబాదులో వ్యాపారం చేస్తున్నానని నాకు డబ్బులు అవసరం ఉందని అతని సెల్ ఫోన్ ఇచ్చి పది రోజులలో డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి నా వద్ద నుండి 70,000/- రూపాయలు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా నన్ను బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ కు చెందిన రవికుమార్ ఆచారి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నాకు ఎస్సీ కార్పొరేషన్ నందు లోన్ ఇప్పిస్తానని మరియు ఉద్యోగం ఇప్పిస్తానని వహీదా అనే మహిళ నా వద్ద నుండి1,75,000/-రూపాయలు తీసుకొని లోను మరియు ఉద్యోగం ఇప్పించకుండా కాలయాపన చేస్తూ నా నంబర్ బ్లాక్ లిస్టులో పెట్టిందని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణంలోని జ్ఞానాపురంకు చెందిన కుమారి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఏన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# బాల అకాడమి లో ద బెస్ట్ గా నిలిచిన ఇంగ్లీష్ ఫెస్ట్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:**




నేడు ప్రపంచాన్ని నడిపిస్తున్న భాష ఇంగ్లీష్. ఇంగ్లీష్ నేర్చుకోవడం అనేది విద్య ,వృత్తి ,ప్రపంచ కమ్యూనికేషన్ మరియు సాంకేతికతలో ఉన్నత స్థాయి అవకాశాలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాన్ని పొందడానికి ఇంగ్లీష్ జ్ఞానం చాలా అవసరం విద్యార్థులు వారి జీవితంలో ఇంగ్లీషులో అనితర సాధ్యమైన ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావలసిన నైపుణ్యాలు అందించాలనే ఉద్దేశంలో భాగంగా ' ఐగో నివా ఫెస్టా' అనే పేరుతో ఇంగ్లీష్ ఫెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మేడం మాధవి లత గారు, ఏం రాజ్ కుమార్ గారు, రజియా మేడం, ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ ప్రాధాన్యతను రాజ్ కుమార్ సార్ విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థులు ఎన్నో ఉపన్యాసాలు స్టోరీస్, స్కిట్స్ ,నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

# మెగా డిఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా -సర్టిఫికేట్ వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**కర్నూలు ఆగస్టు 25ఆంధ్ర ప్రగతి**
మెగా డిఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం నన్నూరు టోల్ ప్లాజా వద్ద శ్రీనివాస బీఎడ్ కాలేజీ, రాఘవేంద్ర బీఎడ్ కాలేజీ లో మెగా డీఎస్సీ 2025 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు సంబంధించి చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ వెరిఫికేషన్ కేంద్రాలకు సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఏ చిన్న సమస్య ఎదుర్కొనడానికి వీల్లేదన్నారు. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలకు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు...నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కీలకమైనదని, క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సబ్జెక్టు వారీగా ఏర్పాటు చేసిన గదులను కలియదిరిగి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు...ఉమ్మడి జిల్లాల్లో ఎంతమంది అభ్యర్థులు హాజరుకానున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ పత్రాల పరిశీలనలో వచ్చే ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించాలో కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు..జిల్లా వ్యాప్తంగా 2600 అభ్యర్థులు ఎంపికయ్యారని, సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం 54 బృందాలను ఏర్పాటు చేశామని, అదనంగా మరో కొన్ని బృందాలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కలెక్టర్ కి వివరించారు. ఎంపిక జాబితా రాష్ట్రం నుంచి విడుదల కావలసిన నేపథ్యంలో ఏ క్షణాన వెరిఫికేషన్ కు ఆదేశాలు అందుతాయో వెంటనే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని డిఇఓ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, నంద్యాల డిఈవో జనార్దన్ రెడ్డి, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# సహకార వ్యవస్థ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి - శ్రీనివాసరెడ్డి.

**ఘనంగా సిరివెల్ల సొసైటీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం.**



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 25:**
కూటమి ప్రభుత్వం సహకార వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తోందని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ నూతన త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార సభ జరిగింది. నూతన అధ్యక్షులుగా కొండమడుగుల శ్రీనివాసరెడ్డి సభ్యులుగా సురా శ్రీనివాసులు, పి. మధుసూదన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కొండమడుగుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశ చరిత్రలో మొట్టమొదటిసారి రైతులకు 24 గంటల్లో ధాన్యం సొమ్ము చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైసీపీ పాలనలో ఆఫ్ లైన్, ఆన్లైన్ పేరుతో సకాలంలో ధాన్యం కొనక, డబ్బులు రాక రైతులు నానా బాధలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీకి అనుగుణంగా అన్నదాత సుఖీభవ పథకం సమర్ధవంతంగా అమలు చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు రైతులకు అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి తెచ్చి సబ్సిడీపై డ్రోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన సాగునీటి సంఘాలను పునరుద్దరించి క్షేత్ర స్థాయిలో రైతులకు ఎప్పటికప్పుడు ఇబ్బందులు తొలగించేందుకు సమర్థవంతమైన నీటి సంఘాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీటి సంఘాలు, సహకార సంఘాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తోందన్నారు. సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రతినిధులు కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రైతులకు ఉత్తమ సేవలు చేసి వచ్చే సొసైటీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా రైతులందరి మద్దతు పొందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో మీర్జా బేక్ బేగ్ సురా రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య, కమతం లక్ష్మిరెడ్డి ,కమతం జయరాం రెడ్డి, శకుంతలమ్మ, రాంభూపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శీలం ప్రసాద్, విజయసింహారెడ్డి బ్రదర్ అనిల్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**కర్నూలు ఆగస్టు 25ఆంధ్ర ప్రగతి** సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నియామక ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరిగిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం తెలిపారు. ఈ పరిశీలనకు మొత్తం 309 మంది సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు గాను 297 మంది హాజరయ్యారు.అభ్యర్థుల విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రం, స్థానికత సర్టిఫికేట్, స్పెషల్ కేటగిరి సర్టిఫికేట్ మరియు ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థుల వద్ద నుండి 3 సెట్ల అటెస్టేషన్ పత్రాలను తీసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నారన్నారు. అభ్యర్థులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలన్నింటినీ సమగ్రంగా పరిశీలిస్తున్నారన్నారు. పత్రాల పరిశీలన అనంతరం అర్హత కలిగిన అభ్యర్థులను తదుపరి నియామక దశకు ఎంపిక చేస్తారన్నారు. అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే నివృత్తి చేశామన్నారు. రేపు (ఆగష్టు 26 వ తేదిన మంగళవారం) 334 మంది ఎపిఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందన్నారు. సివిల్ కానిస్టేబుళ్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ఈ రోజు హాజరు కాని మిగిలిన 12 మంది అభ్యర్థులకు, ఏపిఎస్పీ అభ్యర్థులతో పాటు రేపు మాత్రమే అవకాశం కల్పించబడునని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ ధృవీకరణ పత్రాల పరిశీన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ లు , ఏ ఆర్ డిస్పీ భాస్కర్ రావు, డీపీఓ ఏ ఓ ఎస్ .విజయలక్ష్మి,ఆర్ ఐ లు, సూపరింటెండ్ లు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం !

**ఆగస్టు 25ఆంధ్ర ప్రగతి**

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి



ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి

పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

## రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా?

న్యూఢిల్లీ, **ఆగస్టు 25ఆంధ్ర ప్రగతి**

భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్దాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన

నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇష్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్థలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్‌ఎస్‌ఎస్ మనిషి.

అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా



పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసుడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడంమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి

న్యూఢిల్లీ, **ఆగస్టు 25ఆంధ్ర ప్రగతి**

ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా




ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చున్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్ట్టాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

న్యూఢిల్లీ, **ఆగస్టు 25ఆంధ్ర ప్రగతి** భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన

నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు.

శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనెట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్



డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు.

వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేసతున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 26 ఆగస్టు 2025

# హెడ్ కోచ్‌గా 'దాదా'కు అవకాశం



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. 2026 సీజన్‌కు ముందు ఆయనను హెడ్ కోచ్‌గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది. "ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్‌గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు దిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి దిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్‌డబ్ల్యూ క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఎస్ఏ20- 2025 సీజన్‌కు ముందు ట్రాట్‌ను ప్రిటోరియా క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా నియమించారు. అయితే ఆ సీజన్‌లో ఆడిన 10 గ్రూప్ మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్‌ను చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్ పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్ చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి. టీమ్‌ఇండియా ఆటగాడిగా, కెప్టెన్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర సౌరభ్ గంగూలీ సొంతం. తన 16 ఏళ్ల కెరీర్‌లో వేసిన గంగూలీ జట్టుకు ఎన్నో విజయాలు అందించారు. కష్ట కాలంలో ఉన్న సమయంలో కెప్టెన్సీ చేపట్టి జట్టు గతినే మార్చేశారు. కెప్టెన్‌గా జట్టును అద్భుతంగా నడిపించడంతోపాటు అనేక విజయాలు అందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా భారత జట్టుకు సేవలందించారు. ఇప్పుడు మొదటిసారిగా ఓ జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌లో ఎన్నోసార్లు హాఫ్ సెంచరీలు (80లు, 70లు) చేశాక, వాటిని సెంచరీలుగా మార్చలేకపోయిన అనుభవాన్ని పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో 80-90ల్లో విఫలమైన ఇన్నింగ్స్ ఉన్నాయని, వాటిని సరైన సెంచరీలుగా మలిస్తే 50 సెంచరీల మైలురాయిని దాటేవాడినని అన్నారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 38 అద్భుతమైన సెంచరీలు సాధించినప్పటికీ, ఏదో తెలియని లోటు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికీ తనకు తన పాత ఇన్నింగ్స్ చూడడమంటే చాలా ఇష్టమని చెప్పారు.

# ఎన్నో విషయాల్లో కోహ్లీ కంటే ముందున్న పుజారా



చతేశ్వర్ పుజారా ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారతీయ బ్యాటర్. పూజారా 16 మార్చి 2017న రాంచీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో 525 బంతులు ఎదుర్కొన్నాడు. అందులో భాగంగా ఏకంగా 672 నిమిషాల పాటు బ్యాటింగ్ ఉన్నాడు. ఈ జాబితాలో అతని తరువాత రాహుల్ ద్రావిడ్ (495 బంతులు) ఉన్నాడు. చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత బ్యాటర్. అతను తన కెరీర్లో మొత్తం 18 డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్ జాబితాలో పుజారా నాల్గవ స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో డాన్ బ్రాడ్‌మన్ ఉండగా.. ఆయన పేరిట 37 డబుల్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ మ్యాచ్ విజయాలలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన 3వ భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా. ఈ విషయంలో విరాట్ కోహ్లీ కంటే పుజారానే ముందున్నాడు. అతను మొత్తం 36 సార్లు భారత విజయాలలో 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. విరాట్ భారత్ నెగ్గిన టెస్టుల్లో 30 సార్లు 50 ప్లస్ స్కోర్ చేశాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో సచిన్ టెండూల్కర్ (44), రాహుల్ ద్రవిడ్ (38) రెండవ స్థానంలో ఉన్నాడు. చతేశ్వర్ పుజారా గత 40 సంవత్సరాలలో ఒక టెస్ట్ మ్యాచులో మొత్తం 5 రోజులు బ్యాటింగ్ చేసిన ఏకైక భారత క్రికెటర్. 2017లో అతను శ్రీలంక జట్టుతో మ్యాచ్ లో అన్ని రోజులు బ్యాటింగ్ చేశాడు. క్రికెట్ చరిత్రలో అలా చేసిన రెండవ భారతీయుడు. ఇప్పటివరకు కేవలం 13 మంది బ్యాటర్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన భారత క్రికెట్ జట్టులో సభ్యుడు చతేశ్వర్ పుజారా. అతను 11 సార్లు సెన దేశాలలో విజయం సాధించిన జట్టులో భాగస్వామిగా ఉన్నాడు. ఈ జాబితాలో పుజారా తర్వాత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, అజింక్యా రహానే, రిషబ్ పంత్, కెఎల్ రాహుల్ ఉన్నారు. వీరందరూ 10-10 సార్లు సెన దేశాలలో గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24, 2025 న క్రికెట్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. కెరీర్లో మొత్తం 103 టెస్ట్ మ్యాచ్‌లాడిన పుజారా 43.60 సగటుతో 7195 పరుగులు సాధించాడు. 5 వన్డేలు ఆడిన పుజారా 51 పరుగులు చేశాడు.

# ఆసియా కప్ 2025లో పటిష్టంగా భారత్ బ్యాటింగ్



టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు. శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో ఐపీఎల్ 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

# డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు



## చేజారిన రూ.358 కోట్ల విలువైన ఒప్పందం



భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ %-% 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు. బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ. 358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు. రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం , అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి. ఈ చట్టంతోపాటు ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, ఆర్థిక లావాదేవీలకు కూడా నిషేధం విధించబడింది. ప్రభుత్వం లక్ష్యం ఈ-స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడం. ఇంతకుముందు చట్టబద్ధ గుర్తింపు లేని ఈ రంగానికి ఇప్పుడు అధికారిక మద్దతు లభించనుంది. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-స్పోర్ట్స్ పోటీలకు సహకారం అందించనుంది. అదనంగా, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించనుంది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ కారణంగా వ్యసనాలు, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుతో ఆ సమస్యలు నివారించవచ్చని నమ్ముతోంది. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో డ్రీమ్ 11%-%బీసీసీఐ ఒప్పందం రద్దు కాగా భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, టీమ్‌ఇండియాకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించబోమని డ్రీమ్ ఎలవన్ బీసీసీఐకు సమాచారం పంపినట్లు తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌ను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ చట్టం-2025ను తీసుకురావడంతో డ్రీమ్ ఎలవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రీమ్ ఎలవన్ భారత్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. 2023-26 మధ్య టీమిండియా ఆడే మ్యాచ్‌లకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు డ్రీమ్ ఎలవన్ బీసీసీఐతో 358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం నుంచి మధ్యలోనే వైదొలిగినా డ్రీమ్ ఎలవన్, బీసీసీఐకి భారీ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధిస్తే మధ్యలోనే తప్పుకునేలా ఒప్పందంలోని నిబంధనలు ఉండటమే అందుకు కారణం. ఐపీఎల్‌లో ఫాంటసీ పార్టనర్‌గా ఉన్న మై 11 సర్కిల్ కూడా తప్పుకునే అవకాశం ఉంది. ఏటా ఆ సంస్థ బీసీసీఐకి 125 కోట్లు చెల్లిస్తోంది.

# జకోవిచ్, సబలెంకా శుభారంభం


**పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ లో జకోవిచ్ విన్**

**సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు**

**రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా**

**తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్**

**బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం**



ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్దాతో తలపడనున్నాడు. మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ డేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెంగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షిబహారా(జపాన్)పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మరోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. యూఎస్ ఓపెన్: డే 1 ఫలితాలు:బెంజమిన్ బోంజి - డానిల్ మెద్వెదెవ్‌పై 6-3, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో విజయం. జెస్సికా పెగూలా - మయార్ షెరీఫ్‌పై 6-0, 6-4 తేడాతో విజయం. నొవాక్ జొకోవిచ్ - లీనర్ టియెన్‌పై 6-1, 7-6(3), 6-2 తేడాతో విజయం. ఎమ్మా నవారో - వాంగ్ యాఫన్‌పై 7-6(9), 6-3 తేడాతో విజయం. జాస్మిన్ పావోలిని - డెస్టనీ అయవాపై 6-2, 7-6(4) తేడాతో విజయం. విక్టోరియా అజరెంకా - హినా ఇనోయ్‌పై 7-6(0), 6-4 తేడాతో విజయం. ఆర్యనా సబలెంకా - రెబెకా మసారోవాపై 7-5, 6-1 తేడాతో విజయం. టెయ్లర్ ఫ్రిట్జ్ - ఎమిలియో నవాపై 7-5, 6-2, 6-3 తేడాతో విజయం. బెన్ షెల్టన్ - ఇగ్నాసియో బ్యూస్‌పై 6-3, 6-2, 6-4 తేడాతో విజయం. ఎమ్మా రాడుకాను - ఈనా షిబహారాపై 6-1, 6-2 తేడాతో విజయం. జానిస్ ట్జెన్ - వెరోనికా కుదెర్మెటోవాపై 6-4, 4-6, 6-4 తేడాతో విజయం.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణితీ చోప్రా

ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

# మురగదాస్ మధరాసి.. శివకార్తికేయన్ వైల్డ్ డోస్!

కొన్ని సినిమాలు స్టార్ హీరోల కెరీర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్తాయి. తమిళంలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న శివకార్తికేయన్‌కి మధరాసి అలాంటి అవకాశమేనని అభిమానులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఆయన్ను డైరెక్ట్ చేస్తున్నది గజిని, తుపాకీ, కత్తి లాంటి బ్లాక్‌బస్టర్లను ఇచ్చిన ఏఆర్ మురగదాస్ కావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌తోనే సినిమాపై బజ్ పెరిగిపోయింది. మాస్, క్లాస్ మిక్స్‌తో మురగదాస్ ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారని అప్పుడే క్లారిటీ వచ్చింది. ఇప్పుడు రిలీజ్ చేసిన ట్రైలర్ మాత్రం ఎక్స్‌పెక్టేషన్స్‌ని ఇంకో రేంజ్‌కి తీసుకెళ్లింది. ట్రైలర్ స్టార్ట్ లో హీరో జీవితం ఒక యాక్సిడెంట్ తరువాత పూర్తిగా మారిపోతుంది. ఆ సంఘటనతో అతని బ్రెయిన్ ఒక్క విషయంపైనే ఫిక్స్ అయి దానిని సాధించేందుకు ఏదైనా చేయగలననే మైండ్‌సెట్‌లోకి వెళ్తుంది. ఈ పాయింట్ చుట్టూ కథ తిరుగుతూ, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పటిష్టంగా కొనసాగనుందని ట్రైలర్ సూచించింది. అలాగే గన్ మాఫియాను ఎదుర్కొనే సైనికుడిగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమెతో శివకార్తికేయన్ కెమిస్ట్రీ బాగుంది. రొమాంటిక్ ట్రాక్ కూడా ఆకట్టుకునేలా మెలోడీ సాంగ్స్‌తో కలిపి చూపించారు. అనిరుధ్ సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్




ట్రైలర్‌కి బూస్ట్ ఇచ్చింది. యాక్షన్ బ్లాస్టింగ్ విజువల్స్‌తో పాటు శివకార్తికేయన్ ఎనర్జీ స్క్రీన్‌పై హైలైట్‌గా నిలిచింది. ట్రైలర్‌లో మురగదాస్ స్టైల్ డైరెక్షన్ స్పష్టంగా కనిపించింది. స్లీక్ ఫ్రేమ్స్, ఫాస్ట్ పేస్ నేరేషన్, యాక్షన్ హై వోల్టేజ్ పిక్చరైజేషన్‌తో ఆయన మళ్లీ తన ముద్ర వేసేలా ఉన్నాడు. ఇదే ఆయన కెరీర్‌లో పెద్ద కంబ్యాక్ మూవీ అవుతుందని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. భారీ బడ్జెట్‌తో శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. మాస్, క్లాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా ట్రైలర్ డిజైన్ చేయబడింది. మొత్తానికి మధరాసి ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఈ సినిమా డెఫినిట్ బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకాన్ని పెంచింది.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

## నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# ఎన్టీఆర్ కోసం పెద్ద స్కెచ్ వేసిన ప్రశాంత్ నీల్..!



వార్ 2 తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో జరుగుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. డ్రాగన్ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ అసలు సిసలు మాస్ ఏంటో చూపించబోతున్నాడట ప్రశాంత్ నీల్. ఐతే ఈ సినిమా కోసం ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్ వేశాడని తెలుస్తుంది. డ్రాగన్ బైలింగ్వల్ మూవీ.. వార్ 2 తో ఎన్టీఆర్ హిందీ ఆడియన్స్ ని అలరించాడు. సో అక్కడ కూడా తన మార్కెట్ పెరిగినట్టే. అందుకే డ్రాగన్ ని డైరెక్ట్ హిందీ సినిమాలా తీసే ప్లాన్ లో ఉన్నారట. డ్రాగన్ లో ఒక ఇంపార్టెంట్ రోల్ ఉందట. ఆ రోల్ కి హిందీలో ఒక స్టార్ ని సెలెక్ట్ చేస్తున్నారట. ఐతే హిందీలో ఆ స్టార్ చేసే రోల్ ని సౌత్ వరకు మరో తమిళ స్టార్ ని తీసుకుంటున్నారట. అంటే బైలింగ్వల్ మూవీ లాగా ఒకే కథ ఒకే స్క్రీన్ ప్లే.. కానీ హిందీలో ఒకరు చేసే రోల్ ని సౌత్ లో మరో స్టార్ చేస్తారట. ఈ అటెంప్ట్ క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. ఇంతకీ ఎన్టీఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకునె ఆ స్టార్ ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఒకే సినిమాలో డబుల్ ధమాకా అన్నట్టుగా ఎన్టీఆర్ కోసం హిందీలో ఒకరు, తమిళ్ స్టార్ ఒకరు పనిచేయబోతున్నారు. ఈ స్కెచ్ చూస్తుంటేనే ప్రశాంత్ నీల్ ఈ మూవీని ఎలా ప్లాన్ చేస్తున్నారో అర్ధమవుతుంది. ఈ మూవీలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ నటిస్తుంది. సౌత్ లో ఆమె ఫాలోయింగ్ రోజు రోజుకి పెరుగుతుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో.. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమా అనగానే అంచనాలు భారీగా ఉన్నాయి. ఐతే ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ ఎన్ని అంచనాలతో వచ్చినా దానికి మించి సినిమా ఉంటుందని అంటున్నారు. ప్రశాంత్ నీల్ కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎక్స్ పెక్టేషన్స్ దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది. దేవర 1, వార్ 2 ఈ రెండు సినిమాలతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసంతృప్తిగానే ఉన్నారు. అందుకే డ్రాగన్ మీదే వాళ్ల ఆశలు ఉన్నాయి. ప్రశాంత్ నీల్ సినిమాలో హీరోలు ఒక రేంజ్ లో మాసిజం చూపిస్తారు. మరి మాస్ కి కేరాఫ్ అడ్రస్ అయిన ఎన్టీఆర్ ని ఎలా చూపిస్తాడు అన్నది సూపర్ ఎగ్జైటింగ్ గా ఉంది.